TELANGANA ADDA

RNI: TGTEL/25/A0986

# తెలంగాణ అడ్డా

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యే మా ఆయుధం

PUBLISHED: KARIMNAGAR | సంపుటి : 02 | సంచిక : 50 | శనివారం 05-09-2026 | ఎడిటర్ :- గడ్డి నరేష్, | పేజిలు : 04

## మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్

- ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు.. అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్



జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు - మిగతా 2 లో

## వందలాది చిన్నారుల గల్లంతు.. కష్టంగానే ఆచూకీ!

- నేపాల్-చైనా సరిహద్దులో ఘోర వరద విపత్తు
- వందలాది చిన్నారులు సహా 5,000 మందికి పైగా గల్లంతు
- ధ్వంసమైన నెట్‌వర్క్‌లతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం
- 17,000 మంది పిల్లలకు తక్షణ సహాయం అవసరమన్న యూనిసెఫ్
- మృతుల సంఖ్య 1,200 దాటడంతో కొనసాగుతున్న సహాయక చర్యలు



నేపాల్‌లో సంభవించిన ఘోర వరద విపత్తు పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ జల ప్రళయంలో వందలాది మంది చిన్నారులు సహా వేలాది మంది - మిగతా 2 లో

## కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం



- మంత్రివర్గం నుంచి కొండా సురేఖ తొలగింపు
- మంత్రి హోదాలో కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి
- ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ గన్‌మెన్లను రీకాల్ చేసిన ప్రభుత్వం
- మంత్రి పదవి నుంచి తొలగించిన మరుసటిరోజే చర్యలు
- ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం

# 'తెలుగు స్క్రైబ్'పై సైబర్ క్రైమ్ కేసు

- సీఎం రేవంత్ రెడ్డి భద్రతా సమాచారం లీకేజీపై కేసు
- 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ ఖాతా నిర్వాహకులపై సీఎస్‌వో ఫిర్యాదు
- నిమిషాలవారీ షెడ్యూల్, బ్లడ్ గ్రూప్ వివరాలు బహిర్గతం
- ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అంటున్న తెలుగు స్క్రైబ్
- ఖైరతాబాద్ నుంచి సైబర్ క్రైమ్ పోలీసులకు కేసు బదిలీ




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత రహస్య భద్రతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 'తెలుగు స్క్రైబ్' అనే ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదైంది.

## కొండా సురేఖను తొలగించారు

పొంగులేటి సంగతి ఏమిటి?: హరీశ్ రావు



- రేవంత్ ను వ్యక్తిగతంగా విమర్శించారనే కొండా సురేఖపై వేటు వేశారన్న హరీశ్
- 22ఏ పేరుతో రైతులను పీడిస్తున్న పొంగులేటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నాడని మండిపాటు

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి - మిగతా 2 లో

# ఇరాన్‌పై ఉచ్చు బిగిస్తున్న అమెరికా


- 2027 వరకు బలగాల మోహరింపు పొడిగింపు!
- ఇరాన్‌పై వ్యూహంలో భాగంగా 50,000 మంది సైనికులు, 19 యుద్ధ నౌకల మోహరింపు
- సైనికుల సేవా కాలం పొడిగింపుతో వారిపై పెరుగుతున్న తీవ్ర ఒత్తిడి
- సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే అమెరికా లక్ష్యం
- ఎప్పుడైనా దాడికి సిద్ధమంటూ ఇరాన్‌కు ట్రంప్ బహిరంగ హెచ్చరిక




పశ్చిమాసియాలో ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో మోహరించిన తమ సైనిక బలగాల గడువును 2027 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు యుద్ధ విషయంలో మరిన్ని ప్రత్యామ్నాయాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన దీర్ఘకాలిక సైనిక వ్యూహంలో భాగమని 'వాల్ స్ట్రీట్ జర్నల్' తన కథనంలో వెల్లడించింది. ఇరాన్‌పై సైనిక చర్యలు,

## ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం

షాకింగ్ విషయాలు వెల్లడించిన అధ్యయనం



- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కార్యకలాపాలతో మంచు కరుగుదల
- 2023లో 8.49 లక్షల మెగాజౌళ్ల వేడి విడుదల
- ఈ వేడి 2,492 టన్నుల మంచును కరిగించగలదు
- మూత్ర విసర్జనతో వెలువడే వేడినీ అధ్యయనంలో లెక్కింపు
- 32 ఏళ్లలో బేస్ క్యాంప్ ఉష్ణోగ్రత 0.28 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరిగింది

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన - మిగతా 2 లో

## బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి సీఎం కీలక ప్రకటన



- బెంగాల్ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుగా మిథున్ చక్రవర్తి నియామకం
- కోల్‌కతాలో రూ.25 కోట్లతో 'ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్'కు శంకుస్థాపన
- ఫిలిం సెంటర్ రూపకల్పనలో ప్రభుత్వ జోక్యం ఉండదన్న సీఎం సువేందు
- నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా మూడు విభాగాలతో నిర్మాణం
- వర్షాకాలం ముగిసిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి - మిగతా 2 లో

## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే



- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ - మిగతా 2 లో

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం




- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్

ఏపీలో అక్షరాస్యత రేటు - మిగతా 2 లో

# ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

- పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై చర్చించనున్న సీఎం
- నిన్న చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ నేతలు
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని

TELANGANA ADDA RNI: TGTEL/25/A0986
తెలంగాణ అడ్డా
తెలుగు దినపత్రిక
ప్రజా సమస్యే మా ఆయుధం
శనివారం 05-09-2026

# ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి – ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. నిన్న సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి – పూర్తిగా ఉపసంహరించుకుంది. మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒక వ్యక్తి మంత్రి పదవిలో లేనప్పుడు, వారికి కేటాయించిన ప్రత్యేక భద్రతను ఉపసంహరించడం సాధారణ ప్రక్రియ అని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మంత్రి పదవి నుంచి తొలగించిన వెంటనే ఇంత వేగంగా భద్రతను వెనక్కి తీసుకోవడంపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కొండా కుటుంబానికి ప్రభుత్వం పంపిన ఒక బలమైన సంకేతంగా కొందరు భావిస్తున్నారు. ఈ వరుస పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ తన భవిష్యత్ రాజకీయ ప్రస్థానాన్ని ఎలా మలచుకుంటారనే అంశం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆమె తదుపరి అడుగులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# కొండా సురేఖను తొలగించారు

మొదటిపేజీ తరువాయి – మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం.. షాకింగ్ విషయాలు వెల్లడించిన అధ్యయనం

మొదటిపేజీ తరువాయి – ఎవరెస్ట్ శిఖరం వద్ద మరో ఆందోళనకర విషయం బయటపడింది. బేస్ క్యాంప్‌లో పెరుగుతున్న మానవ కార్యకలాపాలు ఖుంబు హిమానీనదం కరుగుదలను మరింత పెంచుతున్నాయని తాజా అధ్యయనం తెలిపింది. వాతావరణ మార్పులతో పాటు ఇంధన వినియోగం, మనుషుల మూత్ర విసర్జనతో విడుదలయ్యే వేడి కూడా దీనికి కారణమవుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రతి క్లైంబింగ్ సీజన్‌లో వేలాది మంది పర్వతారోహకులు, పర్యాటకులు, గైడ్లు, సిబ్బందితో సందడిగా మారుతుంది. వంట, విద్యుత్, వేడి కోసం ఎల్పీజీ, కిరోసిన్, పెట్రోల్ వాడుతున్నారు. వీటి నుంచి భారీగా వేడి విడుదలవుతోంది. మనుషుల మూత్ర విసర్జనను కూడా పరిశోధకులు లెక్కల్లోకి తీసుకున్నారు. 2023 వసంతకాలంలో బేస్ క్యాంప్‌లో విడుదలైన మొత్తం వేడి 8,49,174 మెగాజౌళ్లుగా అంచనా వేశారు. ఈ వేడి దాదాపు 2,492 టన్నుల మంచును కరిగించగలదని అధ్యయనం వెల్లడించింది. 1991 నుంచి 2023 వరకు ల్యాండ్శాట్ ఉపగ్రహ సమాచారాన్ని పరిశీలించగా బేస్ క్యాంప్ ప్రాంతంలో ఉష్ణోగ్రత ఏటా 0.28 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు తేలింది. ఖుంబు హిమానీనదంతో పోలిస్తే ఇక్కడ వేడెక్కుతున్న వేగం దాదాపు రెండింతలుగా ఉంది. ప్రస్తుతం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ హిమానీనదంపైనే ఉంది. పరిస్థితులు మరింత దిగజారితే క్యాంప్‌ను తరలించాల్సి రావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుత క్యాంప్‌కు నైరుతి దిశలో స్థిరమైన నేలపై రెండు ప్రత్యామ్నాయ ప్రాంతాలను కూడా గుర్తించారు.

# ఇరాన్‌పై ఉచ్చు బిగిస్తున్న అమెరికా.. 2027 వరకు బలగాల మోహరింపు పొడిగింపు!

మొదటిపేజీ తరువాయి – ఆర్థిక ఒత్తిడి, అవసరమైతే విస్తృత స్థాయి యుద్ధం వంటి అంశాలను ట్రంప్ పరిశీలనలో ఉంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట ఇరాన్‌పై స్వల్పకాలిక, నిర్ణయాత్మక సైనిక చర్యగా ప్రచారం చేసినప్పటికీ, ఇప్పుడు ఈ మోహరింపు భారీగా విస్తరించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో సుమారు 50,000 మంది అమెరికా సైనికులు, 19 యుద్ధ నౌకలు, ఫైటర్ స్క్వాడ్రన్లు, వాయు రక్షణ విభాగాలు, పారాట్రూపర్లు మోహరించి ఉన్నారు. ఈ సుదీర్ఘ మోహరింపు కారణంగా అమెరికా సైనికులు, వారి కుటుంబాలు, సైనిక పరికరాలపై తీవ్ర భారం పడుతోందని 'వాల్ స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. ఆర్మీ ఎయిర్ డిఫెండర్ల సేవా కాలాన్ని 9 నెలల నుంచి 12 నెలలకు పెంచారు. యూరప్, పసిఫిక్ ప్రాంతాల నుంచి వచ్చిన కొన్ని యూనిట్లు ఏడాదికి పైగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాయి. నౌకాదళం కూడా ఇదే విధమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం రెండు విమానవాహక నౌకలు, 13 గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్‌లతో సహా మొత్తం 19 యుద్ధ నౌకలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. యుద్ధం ప్రారంభంలో పంపిన యూఎస్ఎస్ డెల్బర్ట్ డి. బ్లాక్, యూఎస్ఎస్ ట్రిపోలి వంటి నౌకలు, వాటిలోని 300 మంది సిబ్బంది నెలల తరబడి విరామం లేకుండా సముద్రంలోనే గడుపుతున్నారు. అదే సమయంలో ట్రంప్ యంత్రాంగం ఇరాన్‌పై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ప్రయోగించడం ద్వారా ఆ దేశ నాయకత్వాన్ని తిరిగి చర్చల టేబుల్‌పైకి తీసుకురావాలని వ్యూహరచన చేస్తోంది. ఆర్థిక ఒత్తిడితోనే ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేస్తుందని, అందుకే ఈ యుద్ధాన్ని ముగిసినట్లుగా ప్రకటించడంపై ట్రంప్ తన సీనియర్ సహాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "హర్మూజ్ జలసంధిపై మాకు పూర్తి నియంత్రణ ఉంది. వాళ్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. ఇరాన్ ప్రజలు ఎప్పుడు తిరుగుబాటు చేస్తారు?" అని రాశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. "ఎప్పుడైనా, ఎక్కడైనా దాడులు చేసేందుకు అమెరికా పూర్తి సన్నద్ధంగా ఉంది. మేము వారి రాడార్ వ్యవస్థను ధ్వంసం చేశాం. వాళ్లు ఏం చేస్తున్నారో మాకు అన్నీ తెలుసు. వాళ్లు బాత్రూమ్‌కు వెళ్లినా మేము చూడగలం" అని వ్యాఖ్యానించారు. రాబోయే నవంబర్ మధ్యంతర ఎన్నికలపై ఈ యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతుందని ట్రంప్ సహాయకులు ఆందోళన చెందుతున్నప్పటికీ, ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని తాను నిర్ణయాలు తీసుకోవడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. సైనిక చర్యలతో పాటు ఇరాన్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసి, ఆ దేశ వాణిజ్య భాగస్వాములపై ఆంక్షలు విధించడం ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్నది అమెరికా వ్యూహంగా కనిపిస్తోంది.

# అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి – 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

# రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం 'తెలుగు స్క్రైబ్'పై సైబర్ క్రైమ్ కేసు

మొదటిపేజీ తరువాయి – సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రేవంత్ రెడ్డి జులై 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయన నిమిషం-నిమిషం కార్యక్రమం, జడ్-ప్లస్ భద్రతా ఏర్పాట్లు, సీఎస్‌వో అధికారిక మొబైల్ నంబర్, అత్యవసర పరిస్థితుల కోసం సీఎం బ్లడ్ గ్రూప్ వంటి సున్నితమైన వివరాలతో కూడిన వైర్‌లెస్ సందేశాన్ని సీఎం ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపించారు. అయితే, అదే రోజు ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' తమ ఎక్స్ ఖాతాలో ప్రచురించింది. దీంతో సీఎం భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక వివరాలు బహిర్గతమయ్యాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కేబీ ఫ్రాంక్లిన్, జులై 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు రావడం భద్రతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల్లో ఎవరో ఒకరు ఈ సమాచారాన్ని అక్రమంగా లీక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు కోసం దీనిని సైబర్ క్రైమ్ పోలీసులకు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ కేసు నమోదుపై 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ వేదికగా స్పందించింది. "ఢిల్లీ పర్యటనలపై వార్త రాసినందుకు రేవంత్ రెడ్డి మరో మెడల్ ఇచ్చారు. దేశంలో ఒక సీఎం తన పర్యటనలపై వార్త రాసినందుకు కేసు పెట్టడం ఇదే మొదటిసారి" అని తమ పోస్ట్‌లో పేర్కొంది. గతంలోనూ ఈ సోషల్ మీడియా హ్యాండిల్ ప్రభుత్వం, సీఎంపై విమర్శనాత్మక పోస్టులు పెడుతూ ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూఏపీఏ సెక్షన్ కింద ఈ ఖాతా వివరాలు ఇవ్వాలంటూ పోలీసులు 'ఎక్స్'కు నోటీసులు పంపడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

# రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే

మొదటిపేజీ తరువాయి – శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

### పుష్కర కాలంగా పన్ను ఎగవేత

2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

### గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

### పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

### ఇక ఉపేక్షించేది లేదు..

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

మొదటిపేజీ తరువాయి – చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

### భారత స్థిరత్వం కీలకం

భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

### రక్షణ బంధం మరింత బలోపేతం

భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

### వరుస పర్యటనలతో బంధం బలోపేతం

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

### క్వాడ్‌పై అమెరికా ప్రత్యేక ఆసక్తి

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

# బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి.. సీఎం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి – సాంస్కృతిక సలహాదారు (కల్చరల్ అడ్వైజర్)గా బాలీవుడ్ ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి నియమితుడయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సువేందు అధికారి శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. కోల్‌కతా శివారులోని న్యూ టౌన్‌లో 'ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్' నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సువేందు అధికారి మాట్లాడుతూ.. రూ.25 కోట్ల వ్యయంతో ఈ ఫిలిం సెంటర్‌ను నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర సమాచార, సాంస్కృతిక శాఖ ఇప్పటికే మంజూరు చేసిందని తెలిపారు. ఫిలిం సెంటర్ డిజైన్‌ను ఖరారు చేసే బాధ్యతను పూర్తిగా బెంగాలీ సినీ రంగ నిపుణులకే అప్పగిస్తామని, ప్రభుత్వం ఇందులో ఎలాంటి జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు. "ఈ రంగంతో సంబంధం ఉన్నవారికే ఆ పనిలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మా పని కేవలం మద్దతు ఇవ్వడమే. ప్రతి విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదు" అని సీఎం అన్నారు. కోల్‌కతాలోని ప్రఖ్యాత నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా ఈ కొత్త ఫిలిం సెంటర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో 750 సీట్ల సామర్థ్యంతో రెండు సినిమా హాళ్లు, ఒక ప్రివ్యూ థియేటర్, ఫుడ్ కోర్ట్, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. రెండో విభాగంలో 1,000 సీట్ల ఆడిటోరియం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఓపెన్-ఎయిర్ థియేటర్ ఉంటాయి. మూడో విభాగంలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, పోస్ట్-ప్రొడక్షన్ కోసం అత్యాధునిక ల్యాబొరేటరీలు, స్టూడియోలు నిర్మిస్తారు. ఇప్పటికే సాయిల్ టెస్టింగ్, స్థల ఎంపిక పూర్తయ్యాయని, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రక్రియ కొనసాగుతోందని సీఎం వివరించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే పశ్చిమ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు మొదలవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 6 వరకు టాలీవుడ్ (బెంగాలీ చిత్ర పరిశ్రమ) కు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించనున్నట్లు, ఈ సన్మాన గ్రహీతల ఎంపికలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోదని, సినీ పరిశ్రమ కమిటీయే ఆ బాధ్యత తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# వందలాది చిన్నారుల గల్లంతు.. కష్టంగానే ఆచూకీ!

మొదటిపేజీ తరువాయి – గల్లంతయ్యారు. కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, రోడ్లు, వంతెనలు పూర్తిగా ధ్వంసం కావడంతో గల్లంతైన వారిని, ముఖ్యంగా పిల్లలను గుర్తించడం అధికారులకు కష్టసాధ్యంగా మారింది. వారి ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనతో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 26న నేపాల్-చైనా (టిబెట్) సరిహద్దులోని హిమాలయాల్లో భారీ హిమానీనదం కూలిపోవడంతో త్రిశూలి నదికి వరదలు పోటెత్తాయి. ఈ ఆకస్మిక వరదల ధాటికి చైనా-నేపాల్ సరిహద్దులోని గైరాంగ్ చెక్‌పాయింట్ సహా పలు పట్టణాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, నేపాల్‌లో మరణించిన వారి సంఖ్య 1,200 దాటింది. నేపాల్, టిబెట్ కలిపి గల్లంతైన వారి సంఖ్య 4,000 నుంచి 5,000 మధ్య ఉంటుందని అంచనా. గల్లంతైన వారిలో భారతీయులు, అమెరికన్లతో పాటు పలువురు విదేశీయులు కూడా ఉన్నారు. ఈ విపత్తులో చిన్నారులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. యూనిసెఫ్ ప్రకారం, సుమారు 17,000 మంది పిల్లలకు తక్షణ మానవతా సహాయం అవసరం. వరదల కారణంగా 18 పాఠశాలలు పూర్తిగా నేలమట్టం కాగా, మరో 20 పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 230 నుంచి 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు గల్లంతయ్యారు. కుటుంబాల నుంచి విడిపోయిన పిల్లల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. యూనిసెఫ్ బృందాలు వారిని గుర్తించి, కుటుంబ సభ్యులతో కలిపేందుకు, మానసిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాయి. గల్లంతైన వారిని కనుగొనడంలో 'తెగిపోయిన నెట్‌వర్క్‌లు' అతిపెద్ద సవాలుగా మారాయి. టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా స్తంభించాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో చాలా ప్రాంతాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. కేవలం హెలికాప్టర్ల ద్వారా మాత్రమే సహాయక బృందాలు అక్కడికి చేరుకోగలుగుతున్నాయి. దీంతో సహాయక చర్యలు, మృతదేహాల గుర్తింపు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది.

TELANGANA ADDA RNI: TGTEL/25/A0986
తెలంగాణ అడ్డా
తెలుగు దినపత్రిక
ప్రజా సమస్యే మా ఆయుధం
శనివారం 05-09-2026

# ఎలుగుబంట్ల దాడిలో మేకల కాపరికి తీవ్ర గాయాలు

### మూడు ఎలుగుబంట్లతో ఒంటరిగా పోరాడి ప్రాణాలతో బయటపడిన శంకర్

### తీవ్ర రక్తస్రావంతో 3 కిలోమీటర్లు నడిచి గ్రామానికి చేరిక

### పరిస్థితి విషమం.. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలింపు

**తిర్యాణి తెలంగాణ అడ్డా ప్రతినిధి, సెప్టెంబర్ 4:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మేకలు మేపేందుకు అడవికి వెళ్లిన వ్యక్తిపై మూడు ఎలుగుబంట్లు ఒక్కసారిగా దాడి చేయడం కలకలం రేపింది. ఎలుగుబంట్లతో ఒంటరిగా పోరాడి ప్రాణాలతో బయటపడిన బాధితుడు తీవ్ర గాయాలతో సుమారు మూడు కిలోమీటర్లు పడుతూ లేస్తూ నడిచి గ్రామానికి చేరుకున్నాడు. తిర్యాణి మండలం రోంపల్లి అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రోంపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపుగూడకు చెందిన మోడితే శంకర్ (54) గురువారం మేకలను మేపేందుకు అడవికి వెళ్లాడు. మేకలు మేస్తుండగా ఒక్కసారిగా మూడు ఎలుగుబంట్లు శంకర్‌పై దాడి చేశాయి. ఈ దాడిలో శంకర్ తల, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. ఒక చేయి విరిగినట్లు సమాచారం. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా ఎలుగుబంట్లను ఎదుర్కొని వాటి నుంచి తప్పించుకున్నాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్నప్పటికీ సుమారు మూడు కిలోమీటర్లు అడవిలో పడుతూ లేస్తూ నడిచి గ్రామానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే శంకర్‌ను చెలిమల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం శంకర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో రోంపల్లి అటవీ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అడవిలో ఎలుగుబంట్ల సంచారంపై అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తెలంగాణ అడ్డా (ప్రతినిధి) (4):** ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎంటీ చింతల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రజలందరికీ భక్తి, ధర్మం, సత్యం, వైపు నడిపించే పవిత్రమైన పండుగ అని అన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు బత్తుల లక్ష్మణ్ యాదవ్, మధుకర్ యాదవ్, బాబురావు యాదవ్, కామేష్ యాదవ్, పూర్ణచందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

# ధర్మ పరిరక్షణకు ప్రతీక శ్రీకృష్ణుడు : నీలం మధు ముదిరాజ్






**ప్రతినిధి/తెలంగాణ అడ్డ 4):** పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్. ధర్మ పరిరక్షణకు, సత్యానికి ప్రతీక శ్రీకృష్ణ పరమాత్ముడని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ తో పాటు పటాన్ చెరు పట్టణంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు దేవరాజ్ నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల ప్రాంగణంలో శ్రీ కృష్ణ నామస్మరణలు, భజనలు, భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన జీవన విలువలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రేమ, సేవాభావం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించే పండుగలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు ఈ కార్యక్రమాలలో కౌన్సిలర్లు నారాయణదాసు, మన్నె రాఘవేంద్ర, సంపత్, సంగన్నగారి గోపాల్,సందీప్ గౌడ్, దస్తగిరి, నాయకులు రవి, శ్రీను, మెట్టు రాజు ,భరత్, అత్తర్ , సాయి, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ప్రతినిధి)తెలంగాణ అడ్డా 4):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ 5 వ వార్డు పెద్దమ్మ గూడెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని గ్రామ ప్రజలు,యువకులు భక్తిశ్రద్ధలతో నిష్ఠ నియమాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గోమాత సేవ చేసి, భజన పాటలు పాడుతూ సేవలు మునిగారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్ శిల్పా నాగరాజు యాదవ్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ ఆ పరమాత్ముని చల్లని దీవెనలు ఎల్లవేళలా జిన్నారం మున్సిపాలిటీ మరియు ఐదవ వార్డు ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో ,ఆయురారోగ్యాలతో ,పాడిపంటలతో, సంతోషంగా ఉండాలని కోరాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గూడెం గ్రామ ప్రజలు యువకులు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లాక్రోస్ విజేతలను ఘనంగా సత్కరించిన మంత్రి

# పొన్నం ప్రభాకర్ ఒక్కొక్కరికి రూ. 25 వేల నగదు బహుమతి



**హైదరాబాద్ ప్రతినిధి తెలంగాణ అడ్డా:** మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్–2026లో భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన బీసీ గురుకుల విద్యార్థినులు పి. గోపిక, సంగీతలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టు తరపున ఆడి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, బీసీ గురుకులాలకు ఖ్యాతి తీసుకువచ్చిన విద్యార్థినులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. తృతీయ బహుమతి సాధించి దేశ ప్రగతిని చాటినందుకు విద్యార్థులకు వ్యక్తిగతంగా రూ. 25,000 చొప్పున నగదు బహుమతి, వారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ. 1,76,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులతో పోటీపడి భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించగా, అందులో బీసీ గురుకుల విద్యార్థినులు గోపిక, సంగీత భాగస్వామ్యం కావడం తెలంగాణకే గర్వకారణమన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. గోపిక, సంగీత ఐదో తరగతిలోనే బీసీ గురుకుల పాఠశాలలో చేరారని, వారిలో లాక్రోస్ క్రీడపై ఉన్న ఆసక్తి, ప్రతిభను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరూ బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నారని, గతంలో కర్నూలు, చెన్నైలో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరిద్దరూ బంగారు పతకాలు సాధించారని, ఆగ్రా, జమ్మూకశ్మీర్‌లో జరిగిన పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. తాజాగా మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించడం వారి క్రీడా ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు క్రీడా శిక్షణ అందించిన లాక్రోస్ కోచ్‌లు పరమేశ్, ఆకాష్, ప్రిన్సిపాల్ శ్రీలతలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలే

# తగిన గుణపాఠం చెబుతారు కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన

**కరీంనగర్ ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతాయని మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలు పడుతున్న అవస్థలను ఎండగట్టేందుకు, వారికి అండగా నిలిచేందుకు నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట గులాబీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున నిరసన గళం వినిపిస్తూ 'వంటా వార్పు' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలతో కలిసి వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**మహిళలను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్**

ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం మహిళలతో ముడిపడి ఉంటుందని, అలాంటి మహిళలనే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'కళ్యాణ లక్ష్మి' పథకాన్ని అత్యంత విజయవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కింద రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలిచ్చి మోసగించిందని విమర్శించారు. అంతేకాకుండా, ఆడబిడ్డలకు ప్రతినెలా రూ. 2,500 ఇస్తామని, చదువుకునే విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు అందజేస్తామని అనేక అలవి కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, నేడు ఆ హామీలన్నింటినీ గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.

**అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని నిలదీస్తాం**

ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు మహిళల పక్షాన నిలబడి పోరాటం సాగిస్తామని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నిరసన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని, ఇదే పట్టుదలతో రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చిచెప్పారు. నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, కొండ సురేఖ బర్తరఫ్ విషయానికి సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అది ఆ పార్టీ అంతర్గత విషయమని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం సన్నగిల్లింది: మాజీ ఎంపీ వినోద్ కుమార్**

కాంగ్రెస్ పాలన వెయ్యి రోజులు పూర్తయిందని, మరో 825 రోజులు మాత్రమే మిగిలి ఉందని, కానీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గం ప్రజల విశ్వాసం కోల్పోయిందని, కొండ సురేఖ రూపంలో మొదటి వికెట్ పడిందన్నారు. కాంగ్రెస్ మంత్రివర్గంలో రెండు కుటుంబాలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయని కొండ సురేఖ చెప్పారని... ఈ లెక్కన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుందని నాకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని నడిపే శక్తిని



రోజురోజుకూ రేవంత్ రెడ్డి కోల్పోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, రాబోయే రోజుల్లో తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, సుధగోని మాధవి, గాదె రూప, యూసుఫ్, అలీ, జమ్ము, కరీంనగర్ రూరల్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్‌లు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### సారంగాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

# భారీ నిరసన ర్యాలీ, వంటా-వార్పు



**జగిత్యాల ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో వైఫల్యం చెందిందని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పెంబట్ల గ్రామ శివారు నుండి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జెండాలు పట్టుకొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, 'జై తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినదిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి వంటా-వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు రూ. 2,500 నగదు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, కేసీఆర్ కిట్ మరియు విద్యార్థులకు స్కూటీలు ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి దావా వసంత సురేష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఈ నిరసన ర్యాలీ మరియు వంటా-వార్పులో ఉత్సాహంగా పాల్గొని రోడ్డుపై వంటలు చేసి తమ నిరసనను తీవ్రంగా వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలపై తుగ్లక్ సైతం సిగ్గుపడేలా ఉంది: టీఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల కవిత విమర్శ



**కరీంనగర్ ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడుతాడని టీఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓవైపు ఇంటర్మీడియేట్ ప్రవేశాలు ఈ ఏడాది నుంచి తీసుకోమని సీఎం అంటారని, కానీ కేవలం రెండు రోజుల్లోనే ఇంటర్ అడ్మిషన్లు ఉంటాయని ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటనలు జారీ చేస్తుందని ఆమె మండిపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పే మాటలకు, ప్రభుత్వ శాఖలు చేసే ప్రకటనలకు అసలు ఎక్కడా పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పూర్తిగా గందరగోళంగా మారాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 6న బీఆర్ఎస్ఎల్పీ సంయుక్త సమావేశం.. ఎర్రవెల్లిలో కేసీఆర్ అధ్యక్షతన భేటీ



**కరీంనగర్ ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** సెప్టెంబర్ 7వ తేదీ నుండి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 6న ఎర్రవెల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం, సరిగ్గా 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనుంది. ఈ కీలక సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరూ తప్పకుండా హాజరుకావాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన నాయకుడు

### వి.ప్రవీణ్ రెడ్డి



**జిన్నారం మండల్ బొల్లారం తెలంగాణ అడ్డ (ప్రతినిధి) (4):** బొల్లారం పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పాఠశాల యజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారి విద్యార్థులు రాధాకృష్ణుల ప్రత్యేక వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో కులమతాలకు అతీతంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను విచిత్ర వేషధారణ చేయించి మురిసిపోయారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేషధారణలో మురిపించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభు గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్






**తెలంగాణ అడ్డ ప్రతినిధి (4):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భారత రాష్ట్ర సమితి (బీ=రా) నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు పాల్గొని, శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, వారితో కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశం. ధర్మం కోసం నిలబడటం, అధర్మాన్ని ఎదిరించడం, సత్యాన్ని కాపాడటం, కష్టాలు ఎదురైనా ధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగడం వంటి ఎన్నో విలువలను భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు మానవాళికి అందించారు. ఈ పవిత్రమైన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ధర్మం ఉన్న చోటే విజయం. శ్రీకృష్ణుడి బోధనలు ఉన్న చోటే సత్యానికి బలం

TELANGANA ADDA RNI: TGTEL/25/A0986
తెలంగాణ అడ్డా
తెలుగు దినపత్రిక
ప్రజా సమస్యే మా ఆయుధం

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాల్లో పాల్గొన్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి




**కరీంనగర్ ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన విజయోత్సవ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉ వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా. వి. నరేందర్ రెడ్డి గారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని, పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని తెలిపారు. ప్రధానంగా పరిపాలనలో పట్టు సాధించి, సహచర మంత్రుల చక్కటి సమన్వయంతో రికార్డు స్థాయిలో అభివృద్ధి సాధించడం తెలంగాణకే గర్వకారణమని వారు కొనియాడారు. ఈ బైక్ ర్యాలీ ఇందిరా చౌక్ నుండి రాజీవ్ గాంధీ చౌక్, మహాత్మా గాంధీ చౌక్, బాబు జగ్జీవన్ రామ్ చౌక్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌక్ మీదుగా సాగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లేశం గారు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గారు, కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆకుల నర్సయ్య గారు, కరీంనగర్ సిటీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ గారు, మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఉ కరీంనగర్ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్ గారు, కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కర్ర రాజశేఖర్ గారు, మడుపు మోహన్ చారీ గారు, ఆకారపు భాస్కర్ రెడ్డి గారు, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి గారు, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ గారు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ గారు అనిల్ కుమార్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ పరిధిలో అక్రమ పశువుల తరలింపు భగ్నం.. 57 మూగజీవాలు స్వాధీనం, 11 మంది అరెస్ట్




**రామగుండం ప్రతినిధి / తెలంగాణ అడ్డా:** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ టీమ్ సిబ్బంది అక్రమంగా పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండు వేర్వేరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో..**

కొటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అటుగా వెళుతున్న 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా, వాటిలో 13 ఆవులు, 17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి 3 గురు డ్రైవర్లు, 4 గురు సహాయకులు కలిపి మొత్తం 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో..**

ఇదే విధంగా, బెజ్జూర్ గ్రామం నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు మరో బృందం పశువులను తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం తాళ్లగురిజాల గ్రామంలో ఆకస్మిక దాడి నిర్వహించింది. పశువులతో వెళ్తున్న 2 మహీంద్రా క్యాంపర్ వాహనాలను తనిఖీ చేయగా, వాటిలో 20 ఆవులు, 7 దూడలు కలిపి మొత్తం 27 పశువులు ఉన్నట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి 2 మంది డ్రైవర్లు, 2 మంది సహాయకులు కలిపి మొత్తం 4 మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి 2 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**మొత్తం స్వాధీనం చేసుకున్న వివరాలు:** రెండు వేర్వేరు ఘటనల్లో కలిపి మొత్తం 57 పశువులు, 5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మొత్తం 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులు, వాహనాలు, మొబైల్ ఫోన్లు మరియు పశువులను సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..




40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఇంటి ఇంటి కి కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత 420 ఆమీల బాకీ కార్డు



**తెలంగాణ తెలంగాణ అడ్డ /ప్రతినిధి (4):** కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ బాకీ కార్డుఉద్యమం రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారుమునిసిపల్ చైర్మన్ జనార్దన్ ఈ రోజు జిన్నారం మునిసిపల్ లో అందూర్, సొలక్ పల్లి మరియు రాలకత్వ గ్రామాలలో కాంగ్రెస్ మోసపూరిత 420 ఆమీల బాకీ కార్డులను ఇంటి ఇంటి కి పంచడం జరుగుతుంది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అడ్డా గోలు ఆమిలతో అధికారం లో కి వచ్చి తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన ఆమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, జిన్నారం మునిసిపల్ చైర్మన్ జనార్దన్ గారు, మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్,కౌన్సిలర్స్ ప్రభాకర్ రెడ్డి, పరమేష్ రెడ్డి, పూజారి రాజు, అది రామక్రిష్ణ, నాగరాజు, విజయభాస్కర్ రెడ్డి, కదీర్,శివరాజ్,ఆంజనేయులు, రాజేష్ రెడ్డి, శాంత వర్మ రెడ్డి, కృష్ణ గౌడ్,రాజేష్ రెడ్డి,రాములు యాదవ్,దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి,అంజి గౌడ్,రతన్, శ్రీశైలం, నవీన్,భాస్కర్, సాయి గౌడ్, సుభాష్,పోచయ్య, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్,కుమ్మరి భాస్కర్ గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల బాకీ కార్డులతో బి ఆర్ ఎస్ పార్టీ నేతల నిరసన



**తెలంగాణ అడ్డా (ప్రతినిధి) (4):** జిన్నారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను బాకీ కార్డులతో గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులు మహిళలు యువత నిరుద్యోగులు పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు హామీలను గుర్తు చేసేందుకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామని వారు అన్నారు ప్రతి గ్రామ గ్రామాన పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మంద రమేష్ శ్రీకాంత్ గౌడ్ ఏర్పుల లింగం తోట నర్సింగ్ రావు మోహన్ వెంకటేష్ నాగరాజ్ బిక్షపతి మల్లేష్ రాజు వెంకటేష్ సీతారాజు తదితరులు పాల్గొని కాంగ్రెస్ హామీలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేశారు హామీలు నెరవేర్చ వరకు ఊరుకునేది లేదని ప్రజలంతా ఏకమై కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు

EDITOR, PUBLISHER, OWNER BYGADDI NARESH Published at D.No: 3-82, Rathnampeta, Vilasagar, Rajanna Sirisilla, Karimnagar District, Telangana State pin—505524. Printer Sanam Venkata Rajasekhar, Printed at Arunodaya Printers D.No : 33-5-9, 2nd floor, , Papaiah Street, Seetharamapuram , Vijayawada, Krishna District, Andhra Pradesh pin-52002 Email Telanganadhairyamnewspaper@gmail.com, Cell :9441260616. RNI No: TGTEL/25/A0986